



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మెదక్
సంగారెడ్డి
సిద్దిపేట

సోమవారం 25 ఆగష్టు 2025


## అక్రమ నిర్మాణాలపై
# అధికారుల మౌనం

◆ పేదవారికి నిబంధనలు, పెద్దవారికి మినహాయింపులా?"



**కొండాపూర్ మేజర్ న్యూస్**

కొండాపూర్ మండలం లోని పలు గ్రామ శివారులు అక్రమ నిర్మా ణాలు, పూర్తి అనుమతులు లేని వెంచర్లు అధికారులు నోటీసులకే పరిమితం కావడంతో, నిర్మాణదారులు రెచ్చిపోయి ప్రభుత్వ భూములు, పంచాయతీ పార్కు స్థలాలు, డిటిసిపి నిబంధనలు అన్నీ ఉల్లంఘిస్తున్నారు.

***మల్కాపూర్ శివారు***

పార్కు స్థలాలను కబ్జా . జి౦2 అనుమతులు ఉన్నా ఐదు అంతస్తుల భవనాలు . రెసిడెన్షియల్ అనుమతులతో కమర్షియల్ కట్టడాలు కడుతున్నారు.

***గంగారం శివారు***

చైతన్య వెంచర్ 33 ఫీట్ల రోడ్లు వేయాల్సి ఉండగా, 30 ఫీట్లకే పరిమితం చేసింది. అధికారులు నోటీసులు ఇచ్చి సంవత్సరంన్నర కాలంగా చర్యలు వాయిదా వేస్తున్నారు. ***మాందాపూర్ శివారు***



మిగతా 2 లో..

## నూతన కోర్టు భవనం
# ప్రారంభం

➪ ముఖ్య అతిథులుగా హాజరైన హైకోర్టు జస్టిస్ సూరేపల్లి నందా, జస్టిస్ అనిల్ కుమార్, జిల్లా కలెక్టర్ ప్రావిణ్య, ఎస్పీ పరితోష్ పంకజ్

➪ ప్రజలకు అందుబాటులో న్యాయ సేవలు



**జిన్నారం మేజర్ న్యూస్:**

జిన్నారం మున్సిపల్ కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన జూనియర్ సివిల్ జడ్జ్ మొదటి శ్రేణి జ్యూడిషియల్ మెజిస్ట్రేట్ కోర్టును హైకోర్టు జస్టిస్ సూరేపల్లి నంద, జస్టిస్ అనిల్ కుమార్, జిల్లా కలెక్టర్ ప్రావిణ్య, జిల్లా జడ్జి భవాని చంద్ర చేతుల మీదుగా ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులకు బార్ అసోసియేషన్ సభ్యులు, అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు జరిగిన కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తి నందా మాట్లాడుతూ.... ప్రజల చెంతకే న్యాయ సేవలు అత్యంత చేరువయ్యాయన్నారు. సివిల్ జ్యూడీషియల్ కేసుల పరిష్కారంలో కాలయాపన ఉండదన్నారు. కోర్టు ఏర్పాటుతో ప్రతి ఒక్కరికి న్యాయ సేవలు అందుతాయన్నారు.

మిగతా 2 లో..

## సీజనల్ వ్యాధులపై
# అప్రమత్తత అవసరం

➪ కేజీబీవీల్లో ద్వారా నాణ్యమైన విద్య బోధనకు చర్యలు.

➪ రుచి - సూచితో కలిగిన పరిశుభ్రమైన ఆహారం విద్యార్థినిలకు అందాలి

➪ కేజీబీవీలో టీచర్ గా మారి పాఠాలు బోధించిన కలెక్టర్



**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి**

కేజీబీవీ ల ద్వారా నాణ్యమైన విద్య అందించడానికి చర్యలు తీసుకుంటూ, సీజనల్ వ్యాధులపై ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. ఆదివారం శంకరంపేట మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టాఫ్ హాజరు రిజిస్టర్, ఎ యన్ సి రిజిస్టర్ లను పరిశీలించారు. ఈ డి డి వివరాలు, ఇప్పటి వరకు ఈ నెలలో ఎన్ని ప్రసవాలు జరిగాయని డాక్టర్ అడిగారు. ఈ డి డి క్యాలెండర్ ను పీహెచ్సీలో అందరికీ కనిపించే విధంగా ప్రదర్శించాలని, ప్రభుత్వాసుపత్రిలోనే ప్రసవాలు అయ్యే విధంగా చూడాలని అన్నారు. సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉంటూ డెంగ్యూ మలేరియా చికెన్ గున్యా వంటి ప్రాణాంతక వ్యాధులు ప్రజలకు సోకకుండా వ్యక్తిగత శారీరక పరిసరాల పరిశుభ్రత పై ప్రజల దృష్టి సారించేలా చూడాలన్నారు. మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా స్టోర్‌రూమ్, వంటగది, డైనింగ్‌హాల్‌ను పరిశీలించిన విద్యార్థినులకు అందుతున్న మెనూ వంటలను రుచి చూసి రుచి – సుచితో కలిగిన పరిశుభ్రమైన

మిగతా 2 లో..

## మండలంలో పర్యటించిన మంత్రి దామోదర



2 లో..

# సమాచార హక్కుకే తూట్లు

◆ పిసిబీ లో పారదర్శకత ఎక్కడ?

**సంగారెడ్డి మేజర్ న్యూస్.**

2005లో అమలులోకి వచ్చిన సమాచార హక్కు చట్టం ప్రజల కోసం ఒక అస్త్రంలా మారింది. ప్రభుత్వ వ్యవస్థలో పారదర్శకత తీసుకురావడమే దీని ఉద్దేశ్యం. కానీ, సంగారెడ్డి జిల్లా కాలుష్య నియంత్రణ బోర్డు (పిసిబీ)లో ఈ చట్టానికే తూట్లు పొడుస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాలుష్యం ప్రశ్నిస్తే.. సమాధానం లేదు.

పాశమైలారం పారిశ్రామిక వాడ రసాయన పరిశ్రమల వల్ల ఇస్నాపూర్ చెరువు బాగా కలుషితమైంది. ప్రతి నెలా అధికారులు నీటి శాంపిల్స్ సేకరించి నివేదికలు తయారు చేస్తారు. కానీ, ఆ నివేదికలు సాధారణ ప్రజలకు, ప్రజాప్రతినిధులకు అందుబాటులో లేవు.మూడు నెలల క్రితం ఒక స్థానిక ప్రతినిధి ఆ నివేదికలు కోరుతూ సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు వేయగా, నిర్ణీత




మిగతా 2 లో..

# మండలంలో పర్యటించిన మంత్రి దామోదర





**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**

రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనరసింహ ఆదివారం నాడు రాయికోడ్ మండలంలో పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా ఇందుర్ గ్రామంలో ఉన్న శ్రీ సద్గురు చిన్మయ జ్ఞాని చెన్న మల్లికార్జున స్వామి పుట్టిన రోజు సందర్భంగా ఆయన డోలారహణ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం కార్యక్రమానికి తరలి వచ్చిన భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ మహాత్మా బసవేశ్వరుడు బోధించిన బోధనను అనుసరిం చాలన్నారు. గురుతత్వం, మానవత్వం,తత్వాన్ని నేటి సమాజం కలిగి ఉండాలని సూచించారు. ఇందుర్, కర్చాల్ గ్రామాలకు 6 కోట్లతో రోడ్డు,బ్రిడ్జి పనులను పరిశీలించారు. అనంతరం సింగూర్ ప్రాజెక్టు బ్యాక్ వాటర్ అనుకొని ఉన్న గ్రామాలకు హస్నబాద్ నుండి ఇందుర్,కార్చల్ గ్రామాల మీదుగా 4.5 కిలోమీటర్ల మేరకు 6 కోట్లతో సాగుతున్న రోడ్డు,బ్రిడ్జి పనులను పరిశీలించారు. ఆయన వెంట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి అంజయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాలాజీ నర్సింలు,మాజీ ఎంపీటీసీ మహంకాళి ,కాంగ్రెస్ పార్టీ ప్రముఖులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు ఉన్నారు.

# నూతన కోర్టు భవనం ప్రారంభం



(మొదటి పేజీ తరువాయి..)

మున్సిపాలిటీలతోపాటు హత్నూర మండల ప్రజలకు న్యాయ సేవలను సద్వినియోగం చేసుకునే అవకాశం ఉందన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎస్పీ పరితోష్ పంకజ్, బార్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, డీఎస్పీ ప్రభాకర్, తాసిల్దార్ దేవదాస్, బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయ వాదులు, నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కుకే తూట్లు

(మొదటి పేజీ తరువాయి..)

గడువులోపు సమాధానం రాకపోగా, తర్వాత "వెబ్‌సైట్‌లో చూడండి" అంటూ తప్పించుకున్నారని తెలుస్తోంది. అయితే ఆ వెబ్‌సైట్ తెరవకపోవడం, రిపోర్టులు అందుబాటులో లేకపోవడం ప్రజల్లో అనుమానాలు రేకెత్తిస్తోంది.

***పరిశ్రమల అండతోనేనా?***

"చెరువుల్లోని కాలుష్యం వివరాలు చెప్పేందుకే ఇంత దాపరికం చూపుతున్న అధికారులు, పరిశ్రమల తనిఖీ రిపోర్టులు ఎలా ఇస్తారు?" అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. పరిశ్రమల మేనేజ్మెంట్లతో అధికారుల కుమ్మక్కే కారణమని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**ఎమ్మెల్యేకు కూడా నిరాకరణ**

ఆశ్చర్యకర విషయం ఏమిటంటే ఒక నియోజకవర్గ ఎమ్మెల్యే సైతం ఇస్నాపూర్ చెరువు కాలుష్య నివేదికలు కోరినా, పిసిబీ అధికారులు సమాధానం ఇవ్వలేదని సమాచారం. ప్రజల ప్రతినిధిని కూడా నిర్లక్ష్యం చేయడమేంటి? అని రాజకీయ వర్గాల్లో చర్చ నడుస్తోంది.

***ఫోన్‌లు తీయని అధికారులు***

ప్రజలు, రైతులు లేదా మీడియా కాలుష్య సమస్యలపై అధికారులను సంప్రదించాలనుకుంటే, ఫోన్‌లకే స్పందించరని ఆరోపణలు ఉన్నాయి. "మాకు సమస్య వచ్చినప్పుడు ఎవరిని ఆశ్రయించాలి?" అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**కోర్టుల మందలింపులు కూడా ఫలితం లేవు**

కాలుష్య నియంత్రణ అధికారుల తీరుపై గతంలో కోర్టులు కూడా తిట్టిపోశాయి. అయినా కూడా మార్పు కనిపించకపోవడం గమనార్హం. "రెండు సంవత్సరాలుగా పరిశ్రమలపై సరైన తనిఖీలు జరగడం లేదు" అని స్థానికులు వాపోతున్నారు.

***కలెక్టర్ జోక్యం తప్పనిసరి***

ప్రజలు, పర్యావరణ వేత్తలు, మీడియా ఒక్కసారిగా అడుగుతున్న ప్రశ్న ఇదే "సమాచారం ఎందుకు దాచుతున్నారు?". ఇకనైనా జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకుని పిసిబీ అధికారుల తీరుపై విచారణ జరిపించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# అక్రమ నిర్మాణాలపై అధికారుల మౌనం

(మొదటి పేజీ తరువాయి..)



రిధిర వెంచర్ అనుమతులు లేకుండానే భవంతులు కట్టేస్తోంది. లక్ష బాట అక్రమ రెవెన్యూ పంచాయతీ అధికారులు పరిశీలించినా చర్యలు జీరో.

***మునిదేవునిపల్లి గ్రామం***

శ్రీ రఘునాథ డెవలపర్స్ గేటెడ్ కమ్యూనిటీ పేరుతో ప్రహరీ గోడ వేసి, 70% ప్లాట్లు అమ్మేశారు. పూర్తి లేఔట్ అనుమతులు లేకుండానే నిర్మాణాలు సాగుతున్నాయి.

***గిర్మాపూర్ శివారు***

నేషనల్ హైవే పక్కనే అనుమతుల్లేకుండా దాబా వ్యాపారం నడుస్తోంది. కథనాలు వచ్చినా అధికారులు మౌనమే. "సాధారణ రైతు ఇంటికి పైకప్పు వేసినా నోటీసులు ఎద్దవారి అక్రమ భవంతులపై చర్యలు ఎందుకు లేవు?" అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

***కలెక్టర్ స్పందించి చర్యలు తీసుకోవాలి***

కలెక్టర్ స్పందించి పూర్తి విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు

# సీజనల్ వ్యాధులపై అప్రమత్తత అవసరం

(మొదటి పేజీ తరువాయి..)



ఆహారాన్ని విద్యార్థులకు అందించాలన్నారు. కలెక్టర్ తరగతి గదులలో విద్యార్థినిల విద్యా సామర్థ్యాలను ప్రశ్నలు జవాబులు రూపంలో అడిగి తెలుసుకునే సంస్కృతి వ్యక్తం చేశారు కస్తూర్బా గాంధీ విద్యాలయంలో విద్యుత్, తాగునీరు, బాత్రూం వంటి సదుపాయాలు సక్రమంగా వినియోగంలో ఉన్నాయా అనే అంశాన్ని స్వయంగా పరిశీలించారు. విద్యార్థినిలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని వసతులు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు ప్రతి రోజు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు గల ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. విద్యార్థులకు సబ్జెక్టుల వారీగా అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ప్రభుత్వ కేజీబీవీల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మౌలిక వసతులు అందించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత స్థానంలో నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు



# కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు



**నిజాంపేట్ మేజర్ న్యూస్**

నారాయణఖేడ్ నియోజకవర్గంలోని నిజాంపేట్ మండల కేంద్రానికి చెందిన 30 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీనీ విడి కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు మరియు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనకు మెచ్చి నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి చేస్తున్నా అభివృద్ధి పనులకు నిరంతరం ప్రజల కోసం అహర్నిశలు కష్టపడుతు వారు నియోజకవర్గనికి చేస్తున్న సేవలకు ఆకర్షితులై పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు ఉచిత సన్న బియ్యం మహిళలకు ఉచిత ప్రయాణం, విద్య వైద్యం వ్యవసాయం పట్ల కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై ఆదివారం నా,ఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఆధ్వర్యంలో సుమారు 100 మంది బిఆర్ఎస్ పార్టీని నుండి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు మాజీ వార్డ్ సభ్యులు యం.రమేష్ సంజీవులు మాల సంఘం అధ్యక్షుడు, బాలయ్య ఉపాధ్యక్షుడు, బి.శ్రీనివాస్, శ్రీనివాస్, బి.రాములు బి,మల్లయ్య బి.కిష్టయ్య పి,గోపాల్ యేసయ్య, దవిడ్ దుర్గయ్య, సాయి, దేవదాస్ గోపాల్, డానియల్, రాజు రమేష్, నగేష్, సుశీల, పదమ్మ పోచమ్మ, జయమ్మ, మల్లమ్మ, లచ్చమ్మా, సంజీవులు కిష్టయ్య, అనిల్ ,యేసు దుర్గయ్య,విజయ్ రావు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ ఎంపిటిసి లింగ రెడ్డి సీనియర్ నాయకులు రాధా కిషన్ సెట్, శంకర్, నిజాంపేట్ గ్రామ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు




# హనుమాన్ మందిరం లో శ్రావణ మాసం ప్రత్యేక పూజలు

**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**



సదాశివపేట లోని ఆరో వార్డు శ్రీకృష్ణ నగర్ కాలనీ శ్రీ సంజీవని పర్వత హనుమాన్ మందిరం వద్ద శ్రావణమాసం చివరి రోజు శని అమావాస్యనాడు తాజా మాజీ కౌన్సిలర్ గుండు రవి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్ గుండు జ్యోతి రవి దంపతులు, సురేందర్, లక్ష్మణ్, శ్రీనివాస్,చంద్రశేఖర్, రాములు అంజి, హనుమాన్ భక్త బృందం మహిళలు యువకులు కాలనీవాసులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# కల్లుగీత సొసైటీలకు ప్రభుత్వం ఈత మొక్కలు పంపిణీ చేయాలి

## రాష్ట్ర కార్యదర్శి బూడిద గోపి డిమాండ్



**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**

ఆదివారం సదాశివపేట మండలం పెద్దాపూర్ గ్రామంలో కల్లుగీత కార్మిక సంఘం సంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో. ఈత చెట్లు పెంచుతున్న నర్సరీలను పరిశీలన చేయడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి బూడిద గోపి మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సొసైటీకి భూమి ఇచ్చి ఈతముక్కల పంపిణీ చేస్తామని హామీ ఇచ్చిన, ఇప్పటివరకు రాష్ట్రంలో ఎక్కడ కూడా ప్రభుత్వ నర్సరీలలో ఈత మొక్కల పెంపకం చేపట్టడం లేదని. ఎక్కడ కూడా ఈతముక్కల పంపిణీ చేపట్టలేదని. ఆయన అన్నారు. అందుకోసమే సదాశివపేట మండలం పెద్దాపూర్ గ్రామంలోని అనేక నర్సరీలలో ప్రైవేటుగా ఈత చెట్ల పెంపకం ఇక్కడ రైతులు చేపట్టడం జరిగిందని. సుమారు రెండు మూడు సంవత్సరాలకు సంబంధించిన మొక్కలు పెద్దవి 1,50,000 వరకు అనేక నర్సరీలలో పెంచి ఉన్నాయని, వాటిని కొనేవారు లేక ఇబ్బందులు పడుతున్నారని, మరి ఆ యొక్క నర్సరీలలో ఉన్న మొక్కలను ప్రభుత్వం కొనుగోలు చేసి కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘాలకు పంపిణీ చేసి ప్రభుత్వ భూములలో చెరువు కట్టల పైన రోడ్లకు ఇరువైపులా ప్రాజెక్టుల కట్టల కింద నాటించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, ముఖ్యమంత్రి గత సంవత్సరం లష్కర్ కూడా కాటమయ్య రక్షణ కిట్టు పంపిణీలో మ్యాండేటరీగా ప్రవేట్ రియల్ ఎస్టేట్ వెంచర్లలో కూడా పెంచిపిస్తామని ఆయన అన్నారు. ప్రభుత్వం తక్షణమే గీత కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేసి 560 జీవో ప్రకారం ఐదు ఎకరాల ప్రభుత్వ భూమిని ఇవ్వాలని వాటిలో ఈత తాటి ఖర్జూర జీలుగు మొక్కలను నాటించి . డ్రిప్పు బోరు నీటి వసతులు కల్పించి గీతా కార్మికుల ఉపాధిని కాపాడాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు ఆశన్న గౌడ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జంగన్న గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్ జిల్లా కమిటీ సభ్యులు రామా గౌడ్ నాయకులు జనార్దన్ గౌడ్ నవీన్ గౌడ్ సత్యనారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# లక్ష బిల్వార్చన కుంకుమార్చన ముగింపు

## భక్త జనసందోహంలో కళ్యాణ మహోత్సవం



**కోహిర్, ఆగస్టు 24 మేజర్ న్యూస్.**

కోహిర్ మండలం బడంపేట గ్రామంలోని శ్రీ రాచన్న స్వామి దేవస్థానంలో శ్రావణమాస లక్ష బిల్వార్చన, కుంకుమార్చన కార్యక్రమాలు అంగరంగ వైభవంగా ముగిశాయి. మధ్యాహ్నం భక్తుల సమక్షంలో శ్రీ రాచన్న స్వామి %-% భద్రకాళి దేవి కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. కర్ణాటక, మహారాష్ట్రతో పాటు తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు తరలివచ్చి, స్వామివారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం భక్తులు తీర్థప్రసాదాలను స్వీకరించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా దేవాలయ కార్యనిర్వాహణ అధికారి శివ రుద్రప్ప, కమిటీ సభ్యులు దయానంద్ పటేల్, శ్రీపాల్, సరస్వతి, గోపాల్, బసవరాజు, మహేశ్వర స్వామి తదితరులు అన్ని ఏర్పాట్లు చేశారు. అర్చకులు జగదీశ్వర్ స్వామి, చెన్న వీరయ్య స్వామి, బిచ్చయ్య స్వామి, బసరా స్వామి, భుజంగం, విశ్వనాథం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో వీరశైవ లింగాయత్ సమాజం సంగారెడ్డి జిల్లా సలహాదారు, కార్యనిర్వాహక అధ్యక్షులు సదాశివపేట అనిమిశెట్టి జయప్రకాశ్, అలాగే సంగారెడ్డి దంపతులు, కార్యనిర్వాహకులు రు ద్రప్ప దంపతులు పాల్గొన్నారు. భక్తులకు అన్నదానం, తీర్థప్రసాదాలు వితరణ చేశారు.

# చైతన్య పాఠశాలలో ఎస్ఎఫ్ఐ ఆందోళన.. నోటీసులు జారీ చేసిన ఎంఈఓ విద్యాసాగర్.

**సంగారెడ్డి, ఆగస్టు 24 (మేజర్ న్యూస్):**




సంగారెడ్డి పట్టణం పోతిరెడ్డిపల్లిలోని చైతన్య పాఠశాలలో నిబంధనలకు విరుద్ధంగా ఆదివారం తరగతులు నిర్వహిస్తున్నారని ఆరోపిస్తూ, స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో విద్యార్థి సంఘాలు ఆందోళన చేపట్టాయి. ఎస్ఎఫ్ఐ నాయకులు మాట్లాడుతూ "ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా, విద్యార్థులపై అనవసర ఒత్తిడి పెంచుతూ పాఠశాల యాజమాన్యం సెలవు రోజుల్లో తరగతులు నిర్వహిస్తోంది. ఇది విద్యార్థుల హక్కులపై అణచివేత" అని ఆరోపించారు. ఈ విషయంపై ఎస్ఎఫ్ఐ ప్రతినిధులు స్థానిక ఎంఈఓ విద్యాసాగర్‌కు ఫిర్యాదు చేయగా, ఆయన వెంటనే స్పందించి పాఠశాల యాజమాన్యానికి తరగతులను తక్షణం మూసివేయాలని ఆదేశాలు జారీ చేశారు. అలాగే, సెలవు రోజున బలవంతంగా తరగతులు పెట్టినందుకు పాఠశాలపై నోటీసులు కూడా ఇచ్చారు. ప్రజలలో, తల్లిదండ్రులలో ఈ నిర్ణయం ఉపశమనం కలిగించింది. విద్యార్థులపై ఒత్తిడి పెంచే పాఠశాలలపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేసింది.

# గంగారంలో గరం గరం రాజకీయం

## సర్పంచ్, ఎంపీటీసీ కుర్చీల కోసం ఆశావహులు

**కొండాపూర్ మేజర్ న్యూస్**

కొండాపూర్ మండల పరిధిలోని గంగారం గ్రామంలో త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలతో రాజకీయాలు వేడెక్కుతున్నాయి. సర్పంచ్, ఎంపీటీసీ స్థానాలపై ఏ రిజర్వేషన్ వస్తుందోనని ఆసక్తి నెలకొంది.ఎస్సీ రిజర్వేషన్ వస్తే: మాజీ సర్పంచ్ నర్సింలు, మాజీ ఎంపీటీసీ కుమారుడు రవి . ధన్యం రాజు బరిలోకి బీసీ రిజర్వేషన్ వస్తే: మాజీ సర్పంచ్ కుమారుడు సద్దాం, మాజీ ఉపసర్పంచ్ నర్సింలు, మాజీ ఎంపీటీసీ శివరాజ్ గౌడ్ పోటీకి సిద్ధం. ఉన్నట్లు సమాచారం జనరల్ రిజర్వేషన్ వస్తే: అంజిరెడ్డి, నరసింహారెడ్డి వంటి నాయకులూ బరిలోకి దిగే అవకాశాలు.

ఎంపీటీసీ సమీకరణాలు:
గంగారం, మహ్మదాపూర్, శివన్నగూడెం గ్రామాలు కలిపే ఎంపీటీసీ స్థానంలో ప్రధాన పార్టీల వ్యూహం కీలకం కానుంది. గంగారం వారికి టికెట్ ఇస్తే మరో పార్టీ మాందాపూర్ అభ్యర్థిని బరిలోకి దించే అవకాశం ఉంది. శివన్నగూడెంలో తాజా మాజీ సర్పంచ్ కుమారుడు వినోద్ నాయక్ బలమైన అభ్యర్థిగా చర్చనీయాంశం అవుతున్నారు.

రసవత్తర పోటీ:
ఈ సారి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండటంతో కాంగ్రెస్ నుంచి బలమైన అభ్యర్థులు బరిలోకి దిగే అవకాశముంది. అలాగే గత ఎన్నికల్లో టీఆర్ఎస్‌కు మెజారిటీ సాధించిన శివన్నగూడెం ఆధిపత్యం కీలకం కానుంది. రియల్ ఎస్టేట్ వ్యాపారం కారణంగా ఆర్థికంగా బలమైన నేతలు ముందుకు రావడంతో ఎన్నికలు మరింత ఆసక్తికరంగా మారనున్నాయి.



# శ్రమను గౌరవించే సంస్కృతి ఉన్న దేశాలు మాత్రమే అభివృద్ధి చెందుతాయి

**- సమాజంలో సగభాగంగా ఉన్న మహిళలు ఉత్పత్తిలో పాల్గొన్నప్పుడే నిజమైన అభివృద్ధి**

**సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు**

**జిల్లాలో సిఐటియు ఉద్యమ విస్తరణకు అండగా నిలిచిన శాండ్విక్ ఎంప్లాయిస్ యూనియన్**

**శాండ్విక్ యూనియన్ అధ్యక్షులు, సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు**

**శాండ్విక్ కార్మిక కుటుంబ సభ్యుల ఆత్మీయ సమ్మేళనం**




**పటాన్ చెరు మేజర్ న్యూస్...**

శ్రమను గౌరవించే సంస్కృతి ఉన్న దేశాలు మాత్రమే అభివృద్ధి చెందుతాయాని సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు అన్నారు. పటాన్ చెరు పారిశ్రామిక ప్రాంతంలోని శాండ్విక్ ఎంప్లాయిస్ యూనియన్ 40 వ వార్షికోత్సవ కార్యక్రమాల ముగింపు సందర్భంగా ఆదివారం జరిగిన కార్మిక కుటుంబాల ఆత్మీయ సమ్మేళనం సభలో ముఖ్య అతిధిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సిఐటియు మాజీ ప్రధాన కార్యదర్శి, సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బివి. రాఘవులు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాఘవులు మాట్లాడుతూ ఒక ప్రయివేట్ పరిశ్రమలో ఒకే నాయకత్వంలో నిరంతరాయంగా 40 సం?? పాటు ఐక్యంగా కొనసాగడం అభినందనీయమన్నారు. సిఐటియు సిద్ధాంతాలకు లోబడి మొదటినుండీ కార్మికులను రాజకీయ చైతన్యం చేసుకుంటూ ప్రజాతంత్ర పనివిధానం ద్వారా శాండ్విక్ ఎంప్లాయిస్ యూనియన్ అనేక అద్భుత విజయాలను సాదించిందని చెప్పారు. కేవలం తమ జీతభత్యాల కోసమే కాకుండా సామాజిక, సంఘీభావ కార్యక్రమాలలో సైతం చురుకుగా పాల్గొంటూ ఇతర సంఘాలకు ఆదర్శంగా నిలిచిందని అభినందించారు. శ్రమను గౌరవించే దేశాలు అభివృద్ధి సాధించాయని, మనదేశ జనాభాలో 50 శాతంగా ఉన్న మహిళలు ఉత్పత్తిలో భాగస్వాములైతేనే నిజమైన అభివృద్ధి సాధించినట్లు అవుతుందన్నారు. అంతర్జాతీయ పరిస్థితులు గమనిస్తే ముఖ్యంగా అమెరికా ట్రంప్ ప్రభుత్వం ఇటీవల అడ్డకోలుగా పెంచిన పన్ను టారిఫ్ ద్వారా ఎగుమతులపై ఆధారపడిన పరిశ్రమలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని అన్నారు. ఇలాంటి పరిస్థితులలో ఉన్న సౌకర్యాలను నిలబెట్టుకోవడమే కష్టమౌతుందని తెలిపారు. ఎన్ని అవాంతరాలు ఎదురైనా చైతన్యవంతులైన శాండ్విక్ కార్మికులు మరింత ఐక్యంగా ముందుకు సాగాలని, మరిన్ని విజయాలు సాధించాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు.

జిల్లాలో సిఐటియు ఉద్యమ విస్తరణకు అండగా నిలిచిన శాండ్విక్ ఎంప్లాయిస్ యూనియన్

శాండ్విక్ యూనియన్ అధ్యక్షులు, సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు

కార్మిక సంక్షేమంలో రాజీలేకుండా 4 దశాబ్దాల పాటు కార్మికులను ఐక్యంగా నెలబెట్టుకుని, 14 వేతన ఒప్పందాల ద్వారా అత్యధిక వేతనాలు,సౌకర్యాలు సాధించామని శాండ్విక్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు చుక్క రాములు అన్నారు. కార్మికుల గృహవసతి, మెడికల్ ఇన్సూరెన్స్, గ్రాట్యుటీ సం??కి 21రోజులకు పెంచుకోవడం, రిటైర్మెంట్ వయసు 60 సం?? లాంటి అనేక చట్టానికి మించిన సౌకర్యాలు కార్మికుల ఐక్య పోరాటాల ద్వారా సాధించామన్నారు. జిల్లాలో అనేక పరిశ్రమలలో సిఐటియు యూనియన్లు ఏర్పడడానికి శాండ్విక్ ఎంప్లాయిస్ యూనియన్ సాధించిన విజయాలు తోడ్పాటును అందించాయని కొనియాడారు. ట్రేడ్ యూనియన్ కార్యకలాపాలను కుటుంబ సభ్యుల వరకు విస్తరించడం శాండ్విక్ యూనియన్ ప్రత్యేకతగా అభివర్ణించారు. కుటుంబ ఆత్మీయ సమ్మేళనంలో కార్మిక కుటుంబాలు అత్యధిక సంఖ్యలో కదిలి రావడం 40 సం?? యూనియన్ కృషికి నిదర్శనం అని చెప్పారు. రాబోయే రోజుల్లో మరింత ఐక్యంగా మరిన్ని విజయాలు సాధించి మన ప్రయాణం గోల్డెన్ జూబ్లీ వైపుకు కొనసాగాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ కార్మిక కుటుంబ సభ్యుల ఆత్మీయ సమ్మేళనం ఆద్యంతం అత్యంత ఉత్సాహభరితంగా, ఆనందోత్సవాల మధ్య జరిగింది. ఈ సందర్భంగా ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. విజేతలకు బహుమతులు ప్రదానంచేశారు. ఈ కార్యక్రమంలో శాండ్విక్ యూనియన్ నాయకులు పి. పాండురంగా రెడ్డి, ఎమ్. మనోహర్, ఎ. వీరారావు, సదాశివరెడ్డి, సత్తిబాబు, కమిటీ సభ్యులు, కార్మికులు వారి కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## డోలారోహణ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి దామోదర

**అందోల్ మేజర్ న్యూస్:**



ఆందోల్ మండల పరిధిలోని డాకూర్ గ్రామ మాజీ సర్పంచ్ కలాలి పూజ రమేష్ గౌడ్ దంపతుల కూతురి డోలారోహణ కార్యక్రమాన్ని సంగుపేటలోని లక్ష్మీ నరసింహ గార్డెన్ లో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలాలి పూజ , రమేష్ గౌడ్ దంపతుల ముద్దుల కూతురు కు ఆకృతి అని నామకరణం చేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జగన్మోహన్ రెడ్డి, చిట్టిబాబు, సురేందర్ గౌడ్, నరేందర్ రెడ్డి, పట్లోళ్ల ప్రవీణ్, హరికృష్ణ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, శంకర్ గౌడ్, కాలేద్, చోటు, నజీర్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పథకాలే పక్క రాష్ట్రాలకు ఆదర్శం

**కాంగ్రెస్ సీనియర్ నాయకులు రామారావు దేశ్పాండే**



**కొండాపూర్ మేజర్ న్యూస్**

స్వర్గీయ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన రైతు ఉచిత కరెంట్, రుణమాఫీ, రాజీవ్ ఆరోగ్యశ్రీ, ఉపాధి హామీ వంటి పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయి. ఆయన చూపిన దారిలోనే నేటి ప్రభుత్వాలు పయనిస్తున్నాయి. కర్ణాటకలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభమవ్వగా, తెలంగాణలో విజయవంతంగా కొనసాగుతోంది. తాజాగా ఆంధ్రప్రదేశ్ కూడా ఈ పథకాన్ని అమలు చేయడం కాంగ్రెస్ సంక్షేమ ఆలోచనలే పక్క రాష్ట్రాలను ప్రభావితం చేస్తున్నాయని రుజువు చేస్తోంది.తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రుణమాఫీ, రైతు భరోసా, ఇందిరమ్మ భరోసా, ఆరోగ్యశ్రీ పెంపు, రేషన్ కార్డుల పంపిణీ, ఇందిరమ్మ ఇండ్లు వంటి పథకాలు కొనసాగుతున్నాయి. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలన్న కాంగ్రెస్ హామీకి అనుగుణంగా అసెంబ్లీలో తీర్మానం చేయడం చారిత్రాత్మకమని పేర్కొన్నారు. పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి టీ జి ఐ ఐ సి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి ఆధ్వర్యంలో కొండాపూర్ మండలంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాలను కాంగ్రెస్ కైవసం చేసుకుంటుందని సీనియర్ నాయకులు రామారావు దేశ్పాండే విశ్వాసం వ్యక్తం చేశారు.

## ఇళ్లపై ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ వైర్లు తొలగించాలి

**కొండాపూర్ మేజర్ న్యూస్**

కొండాపూర్ మండలం గుంతపల్లి గ్రామంలో ఇళ్లపై నుంచి విద్యుత్ వైర్లు వెళ్లడం వల్ల ప్రజలు భయాందోళన. గ్రామానికి చెందిన హరికృష్ణ ఇటీవల విద్యుత్ ఏ ఈ కి వ్రాతపూర్వకంగా వినతి పత్రం సమర్పించారు. ఎన్నిసార్లు విన్నవించినా అధికారులు పట్టించుకోవడంలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు."ఎప్పుడైనా వైర్లు తెగిపడి ప్రమాదం జరగొచ్చునే భయం ఉంది. పిల్లలు పై అంతస్తులపైకి వెళ్ళినప్పుడు ప్రమాదం తప్పదనే ఆందోళన ఎక్కువైంది" అని ఆయన తెలిపారు. ఇటీవల గొల్లపల్లిలో ఇద్దరు విద్యుత్ షాక్‌కు బలైన ఘటన అందరికీ తెలిసిందే. అలాంటి విషాదాలు మళ్లీ జరగకముందే ఇళ్లపై ఉన్న విద్యుత్ వైర్లు తొలగించాలని గ్రామస్థులు విజ్ఞప్తి చేశారు.

## వినాయక మండప నిర్వాహకులకు సూచనలు..

**రామాయంపేట మేజర్ న్యూస్**



ఆగస్టు 27న నిర్వహించే వినాయక నవరాత్రుల ఉత్సవాలను పురస్కరించుకొని నిర్వాహకులు పలు సూచనలు పాటించాలని నిజాంపేట స్థానిక ఎస్సై రాజేష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఆన్లైన్లో వినాయక వివరాలను నమోదు చేసి పోలీస్ స్టేషన్లో తెలపాలన్నారు. నవరాత్రులు వినాయక మండపం వద్ద ప్రతి ఒక్కరు వాలంటరీగా బాధ్యత తీసుకోవాలన్నారు. కరెంటు వైర్ల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలన్నారు. వినాయక నిమజ్జన సమయాన్ని పోలీస్ స్టేషన్లు తెలపాలన్నారు. నిమజ్జన సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా శాంతియుత వాతావరణంలో పండగలు నిర్వహించాలని పేర్కొన్నారు.

## మెదక్ జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులుగా పరంజ్యోతి

**చేగుంట:: మేజర్ న్యూస్ :**



మెదక్ జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులుగా అయిత పరజ్యోతి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఆదివారం చేగుంటలో జరిగిన జిల్లా కార్యవర్గ ఎన్నికలను బాధ్యులందరూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర వాలీబాల్ అసోసియేషన్ పర్యవేక్షణకులు డి మల్లేష్ గౌడ్,జిల్లా యువజన క్రీడల శాఖ బాధ్యులు జి రాజు, ఒలంపిక్ అసోసియేషన్ ఉమ్మడి మెదక్ జిల్లా జనరల్ సెక్రెటరీ చంద్రశేఖర్,సంగారెడ్డి జిల్లా జనరల్ సెక్రెటరీ ఏ కృష్ణ పర్యవేక్షణలో నూతన కార్యవర్గ ఎన్నికలు జరిగాయి. ఎన్నికలు మొత్తం ఏకగ్రీవంగా జరగడం విశేషం. జిల్లా అధ్యక్షులుగా మూడవసారి అయిత పరజ్యోతి ఏకగ్రీవంగా ఎన్నిక కావడం మరో విశేషం. ఉపాధ్యక్షులుగా శృతి గీత, జనరల్ సెక్రెటరీగా కమ్మరి రవీందర్,కోశాధికారి గా చిన్నారి మహిపాల్ రెడ్డి,సహాయ కార్యదర్శులుగా మహేందర్ గౌడ్,అల్లి నరేష్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా మహేష్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గా ఈ రాజేందర్,ప్రవీణ్ యాదవ్,డాక్టర్ నరసింహారెడ్డి,డాక్టర్ పెంటా గౌడ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పర్యవేక్షకులు ప్రకటించారు.

## రాజీవ్ రహదారి ముట్టడిని జయప్రదం చేయాలి....

**మద్దూరు/మేజర్ న్యూస్....**

చేర్యాలను రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని చేపట్టిన రాజీవ్ రహదారి ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని చేర్యాల రెవెన్యూ డివిజన్ జేఏసీ మద్దూరు దూల్మిట్ట మండలాల కన్వీనర్ మలిపెద్ది మల్లేశం పిలుపునిచ్చారు. ఆదివారం మద్దూరు మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ చేర్యాలను రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయాలని జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన రాజీవ్ రహదారి ముట్టడి కార్యక్రమంలో మండల వ్యాప్తంగా ప్రజలు నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మేక సంతోష్ కుమార్, మాజీ సర్పంచ్ జీడి కంటి సుదర్శన్, మాజీ ఎంపీటీసీ గుజ్జుక సమ్మయ్య, సుందరగిరి పరుశరాములు, పార్టీ నాయకులు జేఏసీ నాయకులు పాల్గొన్నారు.



# డీటీ పోస్టు ఖాళీ... పనులన్నీ నత్త నడకన ?



**మేజర్ న్యూస్**

తూప్రాన్ డివిజన్ కేంద్రంలోని మండల రెవెన్యూ కార్యాలయంలో కీలకమైన డిప్యూటీ తహసీల్దారు పోస్టు నాలుగు నెలల నుంచి ఖాళీగానే చేగుంట మండలం గత నెల రోజులుగా డిప్యూటీ తాసిల్దార్ ఖాళీగా డివిజన్ కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయాల్లో డిప్రెషన్ పైన అధికారులు పనిచేయడం జరుగుతుంది, కానీ రెగ్యులర్ పోస్టులు లేక డిప్యూటేషన్ పైనే ఆధారపడి పని చేస్తున్నారు, తూప్రాన్ మండలం డిప్యూటీ తాసిల్దార్ ఖాళీగా గత నాలుగు ఐదు నెలల నుండి ఖాళీగా ఉండడం గమనాభం జిల్లా కలెక్టర్ స్పందించి ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు, ఉంటోంది.ఫలితంగా అన్నిరకాల ఫైళ్ల క్లియరెన్స్ పనులు నత్తనడకన కదులుతున్నాయి. ఈ అధికారి చూడాల్సిన బాధ్యతలను ఒక్క తహసిల్దారే చూసుకుంటూ ద్విపాత్రాభినయం చేస్తున్నారు.తూప్రాన్ మండలంలో రెవెన్యూ,భూ సమస్యలు,భూభారతి అర్జీలు విపరీతంగా ఉంటున్నాయి.కార్యాలయంలో పనిచేసే ప్రతి ఉద్యోగికి పనిభారం ఎక్కువగా ఉంటుంది. ఇరుకైన గదులు,పైగా పని వత్తిడి పెరిగి సకాలంలో ఏ పనులూ జరగడంలేదు.అర్జీదారులు రోజుల తరబడి కార్యాలయం చుట్టూ తిరిగిపోతున్నారు. పనులు జరుగక విసుక్కుంటున్నారు.తహసీల్దారు కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దారు పోస్టే అతి ముఖ్యమైంది. ఆఫీసులో ప్రతి ఫైలు కదలాలంటే,ప్రతి లెటర్ కావాలంటే డీటీ క్లియర్ చేస్తేనే తహసీల్దారు టేబుల్ పైకి వెళుతుంది. అలాంటి ముఖ్యమైన పోస్టును ఉన్నతాధికారులు ఐదు నెలలుగా భర్తీ చేయకుండా పెండింగులో ఉంచుతున్నారు. తహసీల్దారు రెండు పదవులను చేయలేక ఇబ్బందిపడాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. డీటీ పోస్టు ఖాళీగా ఉండడంతో రెవెన్యూ ఆఫీసు పనులన్నీ నత్తనడకన సాగుతున్నాయి.రెవెన్యూ డివిజన్ కేంద్రంలో ఉన్న తహసీల్దారు ఆఫీసులో ఈ పరిస్థితులు తిష్ట వేసి ఉండడం, ముక్యంగా ఆర్డీవోకు ఈ సమస్య గురించి తెలిసినా డీటీ పోస్టు భర్తీ విషయంలో దృష్టి పెట్టకపోవడం గమనార్హం. భూభారతి అర్జీలు ఈ మండలంలో విపరీతంగా ఉన్నాయి.ముఖ్యమైన పోస్టు ఖాళీగా ఉండడంతో భూభారతి అర్జీలు సకాలంలో పరిష్కారం కావడంలేదు. అలాగే ప్రజలకు,విద్యార్థులకు తరచూ అవసరమయ్యే కుల,ఆదాయ,స్థానికత, డెత్ తదితర సర్టిఫికెట్ల జారీలో విపరీత జాప్యం జరుగుతోంది. డీటి పోస్టు భర్తీ కాకపోవడంతో ఆ ఉద్యోగికి సంబంధించిన గదిలో ఖాళీకుర్చీ వెక్కిరిస్తోంది. అదేవిధంగా ఈ ఆఫీసులో రెండు ఆర్ ఐ పోస్టులు ఉన్నప్పటికీ ఒక్కరే పనిచేస్తున్నారు. మరో ఆర్ ఐ ఆర్డీవో ఆఫీసులో డిప్యుటేషన్ పై వెళ్లగా ఉన్న ఒక్కఆర్.ఐకి చేతినిండా పనిభారంతో పాటు డిమాండ్ కూడా పెరిగింది.ఆర్డీవో తలచుకుంటే ఎప్పుడో డీటీ పోస్టు భర్తీ అయ్యేదని అంటున్నారు.మరి ఏ కారణం చేతనో ఆ పోస్టును ఐదు నెలల నుంచి ఖాళీగానే ఉంటోంది.ఏదేమైనా డివిజన్ కేంద్రంలో ఉన్న రెవెన్యూ కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దారు పోస్టును నెలల తరబడి వేకేంట్ గా ఉంచడం శోచనీయం.వెంటనే జిల్లా ఉన్నతాధికారులు తూప్రాన్ మండల తహసీల్దారు ఆఫీసుపై దృష్టి సారించి ఇక్కడ ఖాళీగా ఉంటున్న కీలకమైన డిప్యూటీ తహసీల్దారు పోస్టును భర్తీ చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# రెడీ అవుతున్న గణపయ్య మండపాలు

గ్రామాల్లో వినాయక చవితి ఉత్సవాలకు రెడీ అవుతున్న వినాయక మండపాలు హిందువులు జరుపుకునే పండగలలో వినాయక చవితి పండగకు విశిష్ట స్థానం ఉంది. పిల్లలు ఎంతో ఇష్టంగా జరుపుకునే పండగ. పెద్దలు పిల్లలుగా మారే పండగ. దేశ వ్యాప్తంగా వినాయక చవితి సందడి మొదలైంది. వినాయక పుట్టిన రోజైన బాద్రపద మాసం శుక్ల పక్షం చవితి తిథి నుంచి పది రోజుల పాటు గణపతి పుజిస్తారు. ఇప్పటికే గల్లీ గల్లీలో గణపతి నవరాత్రి వేడుకల కోసం మండపాలను రెడీ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో పోలీసులు గణపతి నవరాత్రి మండపాల ఏర్పాటు విషయంలో సంచలన నిర్ణయం తీసుకున్నారు. మండపాల అనుమతి విషయంలో అన్ని మండపాల విషయంలో ఒకే విధానం ఉండేలా ప్రత్యేక చర్యలు తెలియజేస్తున్నారు వినాయక ఉత్సవాల విషయంలో వినాయక ఉత్సవాలు నిర్వహించే సభ్యులకు ప్రత్యేక చర్యలు తెలియజేస్తున్న పోలీస్ శాఖ తగు జాగ్రత్తలు పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని చుట్టుపక్కల ఉన్నవారికి ఇబ్బందులు కలగజేయకుండా చర్యలు తీసుకొని మండపాల్లో ఎటువంటి అల్లర్లకు చోటు ఇవ్వకుండా అప్రమత్తంగా ఉంది వినాయక నిమజ్జనం వరకు జాగ్రత్తలు పాటించాలని తెలియజేస్తున్నారు.





## ఏడుపాయలలో భక్తుల సందడి...

**పాపన్నపేట మేజర్ న్యూస్**


పవిత్ర పుణ్యక్షేత్రమైన ఏడుపాయల దుర్గ మాత సన్నిధిలో భక్తుల సందడి నెలకొంది. ఆదివారం కావడంతో భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. అయితే గత వారం రోజులుగా మంజీరా ఉద్ధృతంగా ప్రవహించడంతో దుర్గామాత ఆలయం మూసి ఉంచారు. రాజగోపురంలోనే పూజలు నిర్వహిస్తున్నారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు రాజగోపురం లోనే అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని దర్శించుకుని పూజలు నిర్వహించారు. భక్తులకు ఇబ్బందులు రాకుండా ఆలయ సిబ్బంది ఏర్పాటు చేశారు. అయితే ఆలయం ముందు వరద ఉధృతి తగ్గినందున త్వరలో ఆలయం ప్రారంభించి భక్తులకు దుర్గామాత దర్శనం పున ప్రారంభించే అవకాశం ఉంది.


# గం: గణపతియే: నమ:











జూచి అచ్చటికిబోయి, ఆ మణి చేతపుచ్చుకుని వచ్చుచున్నంట ఉయ్యాలలోని బాలిక యేడ్వదొడంగెను. అంత దాదియును వింత మానిసి వచ్చేననుచు కేకలు వేసెను.

అంతట జాంబవంతుడు రోషావేశుండై చనుదెంచి శ్రీకృష్ణునిపై బడి అరచుచు, నఖంబుల గ్రుచ్చుచు, కోరల గొఱకుచు, ఘోరముగా యుద్ధము చేయ శ్రీకృష్ణుడు వానింబడద్రోసి, వృక్షముల చేతను రాళ్ల చేతను, తుదకు ముష్టిఘాతముల చేతను రాత్రింబవళ్లు ఎడతెగక ఇరువదెనిమిది దినంబుల యుద్ధ మొనర్పజాంబవంతుడు క్షీణబలుండై దేహం బెల్ల నొచ్చి భీతి జెందుచు తన బలంబును హరింపజేసిన పురుషుండు రావణ సంహారి యగు శ్రీరామచంద్రునిగా తలంచి, అంజలి ఘటించి, 'దేవాది దేవా! ఆర్తజన పోషా! భక్తజన రక్షా! నిన్ను శ్రీరామచంద్రునిగా నెఱింగితి. ఆ కాలంబున నా యందలి వాత్సల్యముచే నన్ను వరంబు కొరుమని ఆజ్ఞనయెసంగ నా బుద్ధిమాంద్యంబున మీతో ద్వంద్వ యుద్ధంబు చేయవలెనని కోరు కొంటిని. కాలాంతరమున నది జరుగగలదని సెలవిచ్చితురి.

ఇప్పుడు నా కోరిక నెరవేర్చితిరి. నాశరీరమంతయు శిథిలమయ్యెను. ప్రాణములు కడబట్టె, జీవితేచ్ఛ నశించె. నా అపరాధములు క్షమించి కాపాడుమని ప్రార్థింప, శ్రీకృష్ణుడు దయాళుడై, జాంబవంతుని శరీర మంతయు తన హస్తంబున నిమిరి భయంబు బాపి, 'భల్లూకేశ్వరా! శమంతకమణి నపహరించినట్లు నాపై నారోపించిన అపనింద బాపుగొన నిటువచ్చితిని గాన మణి నొసంగుము. నే నెగెదా ననిన జాంబవంతుడు శ్రీకృష్ణునికి మణిసహితముగా తమ కుమార్తెయగు జాంబవతిని కానుకగా నొసంగెను. అంత తన ఆలస్యమునకు పరితపించు బంధుమిత్ర సైన్యముల కానందంబు కలిగించి, కన్యారత్నముతోను, మణితోను శ్రీకృష్ణుడు పురంబుచేరి సత్రాజిత్తును రావించి, పిన్న పెద్దలను జేర్చి యావ ద్వృత్తాంతమును చెప్పి శమంతకమణి నొసంగిన నా సత్రాజిత్తు 'అయ్యో! లేనిపోని నింద మోపి దోషంబునకు పాల్పడితి ' నని విచారించి మణిసహహితముగా తన కూతురగు సత్యభామను భార్యగా సమర్పించి, తప్పు క్షమింపు మని వేడుకొనెను. శ్రీకృష్ణుడు సత్యభామను గైకొని మణి వలదని మరల నొసంగెను. శ్రీకృష్ణుడు శుభముహూర్తమున జాంబవతీ సత్యభామలను పరిణయంబాడ నచటికి వచ్చిన దేవాదులు, మునులు స్తుతించి, 'మీరు సమర్థులు గనుక నీలాపనింద బాపుకొంటిరి. మాకేమి గతి 'యని ప్రార్థింప శ్రీకృష్ణుడు దయాళుడై, 'భాద్రపద శుద్ధ చతుర్థిని ప్రమాదంబున చంద్రదర్శ మయ్యేనేని ఆనాడు గణపతిని యథావిధి పూజించి, ఈ శమంతక మణి కథను విని అక్షంతలు శిరంబున దాల్చువారు నీలాపనింద నొందకుండెదరు గాక! అని ఆనతీయ, దేవాదులు సంతసించి తమ నివాసంబుల కరిగిరి. ఇట్లు సూత మునీంద్రుడు గణాధిపతి శాపమోక్ష ప్రకారంబు శౌనకాది మునులకు వినిపించి వారిని వీడ్కొని నిజాశ్రమంబున కరిగెను.

### నిమజ్జనం చేసే విధానం:

దసరా పండుగలా వినాయకచవితికి కూడా నవరాత్రులు నిర్వహించడం సంప్రదాయం. తొమ్మిది రోజులపాటు పూజలు నిర్వహించి, ఆ తర్వాత దేవాతా మూర్తులను నిమజ్జనం చేయడం అనాదిగా వస్తున్నది. నిమజ్జనాన్ని పండుగ రోజుగానీ, లేదా 3, 5, 7, 9వ రోజు గానీ నిర్వహించాలి. అంటే బేసి సంఖ్య విన్న ఏ రోజైనా స్వామిని నిమజ్జనం చేయవచు. నిమజ్జనం చేసే ముందు గణపతికి భక్తితో ధూపదీప నైవేద్యాలు సమర్పించాలి. తీర్థ ప్రసాదాలను అందరూభుజించి ఆ తరువాత సంప్రదాయబద్ధంగా నిమజ్జనం ఊరేగింపు నిర్వహించాలి. గణనాధుడిని నీటిలోకి విడిచే ముందు "శ్రీ గణేశం ఉద్వాసయామి.....శోభనార్థం పునరాగ మనాయచ"అని పఠించడం సంప్రదాయం.

**–సూర్య కుటుంబం ఉమ్మడి మెదక్ జిల్లా**

## నిరంతరం మీ వెన్నంటే ఉంటా

**మాజీ కౌన్సిలర్ నాగరాజు**

**జన్మదినం సందర్భముగా వార్డు ప్రజల కోసం బోర్లు వేసిన నాగరాజ్ నాని**



**అందోల్ మేజర్ న్యూస్:**

మాజీ కౌన్సిలర్ కోరబోయిన నాగరాజ్ నాని తన జన్మదినం పురస్కరించుకొని ఆందోల్ జోగిపేట మున్సిపల్ పరిధిలోని 12వ వార్డులోనీ ప్రజల కోరిక మేరకు తన సొంత 2 లక్షల రూపాయలు వెచ్చించి రెండు బోర్లు వేయించారు ఆదివారం ఉదయం తన అనుచరులతో వార్డులోని రెండు కూడళ్ల వద్ద బోరు వేస్తే నీళ్లు పడ్డాయి దీంతో నాని సంతోషం వ్యక్తం చేశారు అలాగే వార్డు ప్రజలు కూడా ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ కోరబోయిన నాగరాజ్ నాని మాట్లాడుతూ తన జన్మదినం పురస్కరించుకొని వార్డు ప్రజల అవసరాల కోసం బోర్లు వేయించడం సంతోషముగా ఉంది వార్డు ప్రజల కోసం వాళ్ళ మంచి చెడుల కోసం నిరంతరం అందుబాటులో ఉంటాను వాళ్ళ వెన్నంటే ఉంటాను వార్డును అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తూ వాళ్ళ సేవచేయడం అదృష్టంగా భావిస్తున్నాను ముందు ముందు కూడా వార్డు ప్రజల కోసం అన్ని విధాలుగా సేవచేస్తాను అన్నారు. వార్డులో యువకులు మహిళలు నాని జన్మదినం సందర్భముగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపి వాళ్ళ సంతోషం వ్యక్తం చేశారు వార్డు పెద్దలు నానికి ఆశీర్వాదాలు అందచేశారు ఇలాంటి నాయకుడు మాకు ఉండడం సంతోషంగా ఉంది అన్నారు. నాని జన్మదినం సందర్భముగా మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహ నానికి ఫోన్ చేసి శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వాదం అందచేశారు. ఈ కార్యక్రమములో వార్డు యువకులు బుర్రగోని అశోక్,జోగినాథ్,దశరథ్,పాపయ్య,ప్రభు,ఉస నాగరాజ్,బిర్లా శంకర్, కడల మల్లేశం,బీమ్ రాజ్ రాకేష్,లక్ష్మణ్, సాయితేజ వార్డు మహిళలు పాల్గొన్నారు

## రక్తదాన శిబిరంలో ఎమ్మెల్యే చింత ప్రభాకర్

**సంగారెడ్డి మేజర్ న్యూస్.**

బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో రాజాంపేటలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన శిబిరాన్ని సందర్శించి, పరిసరాలను పరిశీలించారు. నిర్వాహకులను అభినందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ "రక్తదానం ఒక మహాదానం. ఈ తరహా కార్యక్రమాలు సమాజానికి ఎంతో మేలు చేస్తాయి. యువత ముందుకు వచ్చి రక్తదానంలో భాగస్వాములు కావాలి" అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సిడిసి చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి జెడ్పిటిసి కొండల్ రెడ్డి శ్రీధర్ రెడ్డి బ్రహ్మకుమారి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబానికి ఎల్ ఓ సి అందజేసిన ఎమ్మెల్యే



**సంగారెడ్డి , ఆగస్టు 24 మేజర్ న్యూస్.**

సదాశివపేట మండలం వెల్టూర్ గ్రామానికి చెందిన అల్మాన్ సరిహాకు మెరుగైన వైద్యం కోసం రూ. 2,00,000 విలువ గల (లెటర్ అఫ్ క్రెడిట్) ను సంగారెడ్డి శాసనసభ్యులు చింతా ప్రభాకర్ మంజూరు చేసి, ఆదివారం సదాశివపేటలో కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ "నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటాం, ఎలాంటి సమస్య వచ్చినా సహాయం అందించడానికి సిద్ధంగా ఉంటాం" అని అన్నారు. ఈ కార్యక్రమంలో సదాశివపేట మండల పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు, పి ఏ సి చైర్మన్ రత్నాకర్ రెడ్డి, శ్రీహరి, రామప్ప తదితరులు పాల్గొన్నారు.

# మంచి నీటి వాటర్ ప్లాంట్ ప్రారంభం

## మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి

**చిలప్ చెడ్, మేజర్ న్యూస్ :**



మండల పరిధిలోని గౌతపూర్ గ్రామంలో మంచి నీటీ సమస్య లేకుండా గ్రామ ప్రజల తాగు నీరు అందుబాటులో ఉండాలని మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి వాటర్ ప్లాంట్ ను ప్రారంబించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాల విద్యార్థుల తాగు నీటి సౌకర్యం కోసం సర్గీయ కామ్రేడ్ చిలుముల కిషన్ రెడ్డి వర్ధంతిని పురస్కారించుకొని రూ. 65వేలతో 300ల లీటర్ల వాటర్ ప్లాంట్ ను ప్రారంభించడం జరిందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ చైర్మన్ సుహాసిని, నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి, మెదక్ జిల్లా డీసీసీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి చిలప్ చేడ్ మాజీ తాజా జడ్పీటీసీ శేషాసాయి రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## వినాయక మండపాలు ఏర్పాటు చేసే భక్తులకు ,వట్టిపల్లి పోలీసుల సూచనలు.

**వట్టిపల్లి సూర్య మేజర్ న్యూస్.**

వట్టిపల్లి మండలం వివిధ గ్రామాలలో వినాయక మండపాలు ఏర్పాటు చేసే భక్తులకు వట్టిపల్లి సబ్ ఇన్స్పెక్టర్ లవ కుమార్ పలు రకాల సూచనలు తెలియజేస్తున్నారు. మండపాలు ఏర్పాటు చేసే భక్తులు, పోలీసులకు తప్పనిసరి ముందస్తు సమాచారం ఇవ్వవలెను. ఇతరులకు ఆటంకం కలగకుండా రోడ్లపై గాని ,కాలి బాటలపై గాని, చౌరస్తాలలో గాని మండపాలు ఏర్పాటు చేయరాదు. ఎలక్ట్రికల్, కరెంట్, విషయంలో తగు జాగ్రత్తలు పాటించాలి .ఎక్కువ శబ్దం లేకుండా తక్కువ శబ్దంతో రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లు వినియోగించాలి .డీజే సౌండ్స్ కు అనుమతి లేదు. ఇతర మతాలను కించపరిచే వ్యాఖ్యలు చేయరాదు. టపాకాయలు మందు గుండు సామాగ్రి ఉంచరాదు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి. లాటరీ లేదా బలవంతపు వసూలు చేయరాదు అని ఎస్ఐ లవకుమార్ తెలియజేసి నారు.

## రోడ్డు విస్తరణ కోసం

# ఎమ్మెల్యే కు వినతి

## సానుకూలంగా స్పందించిన మైనంపల్లి రోహిత్

**పాపన్నపేట మేజర్ న్యూస్:**
మండల కేంద్రమైన పాపన్నపేట నుంచి కొంపల్లి వరకు రోడ్డు విస్తరణ మరియు కొత్తపల్లి వంతెన వద్ద పెండింగ్ లో ఉన్న రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ పాపన్నపేట మండల నాయకులు ఆదివారం ఎమ్మెల్యే రోహిత్ రావుకు వినతి పత్రం అందజేశారు. పాపన్నపేట నుంచి కొంపల్లి వరకు పది కిలోమీటర్ల సింగిల్ రోడ్డు పూర్తిగా గుంతల మయంగా మారిందని, అనేక మూలమలుపులు ఉండడం వలన మండల కేంద్రానికి రాకపోకలు సాగించే ప్రయాణికులు రోడ్డు ప్రమాదాల బారిన పడుతున్నారని డబుల్ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని వారు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లగా ఎమ్మెల్యే స్పందించినట్లు వారు తెలిపారు. దాంతో పాటు కొత్తపల్లి వంతెన వద్ద పెండింగ్ లో ఉన్న రోడ్డు నిర్మాణానికి సైతం చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పార్టీ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు ప్రశాంత్ రెడ్డి, పార్టీ నాయకులు బాబర్, డీలర్ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.



## ఆస్తుల గొడవతో వ్యక్తి

# ఆత్మహత్యాయత్నం

## -పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం

**సిద్దిపేట రూరల్, మేజర్ న్యూస్:**
ఆస్తుల గొడవతో వ్యక్తి పురుగుల మందు తాగి



ఆత్మహత్యాయత్నం చేసుకున్న సంఘటన తోర్నాల గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. బాధితుడి తల్లి పుష్పమ్మ, భార్య లావణ్య లు తెలిపిన వివరాల ప్రకారం.... మేడిశెట్టి పుష్పమ్మకు ఇద్దరు కుమారులు నవీన్, శ్రవణ్ ఉన్నారు. నవీన్ ట్రాక్టర్ నడిపిస్తూ జీవనం సాగిస్తుండగా, శ్రవణ్ ప్రైవేటు ఉద్యోగం చేసుకుంటున్నాడు. అన్నదమ్ములు ఇరువురి భాగస్వామ్యంతో వరి కోత యంత్రం కొనుగోలు చేసి కొద్ది రోజులగా నడిపిస్తున్నారు . ఇదిలా ఉండగా సంవత్సరం క్రితం వరికోత యంత్రానికి సంబంధించిన శ్రవణ్ భాగాన్ని నవీన్ కొనుగోలు చేశాడు. మరోవైపు నాటి నుంచి ఆస్తిపంపకాలు ఇతరత్రా వ్యవహారాల్లో ఇరువురి మధ్య వివాదం కొనసాగుతోంది. గొడవ చివరికి పోలీసు స్టేషన్ కు వచ్చింది. దీంతో ఇరువురిని సీఐ మందలించి కూర్చోని మాట్లాడుకోవాలంటూ సూచించాడు. ఈ క్రమంలోనే పోలీస్ స్టేషన్కు వచ్చిన తనకు న్యాయం జరగడంలేదని, సీఐ దురుసుగా ప్రవర్తిస్తూ కొట్టాడని ఆరోపిస్తూ ఆదివారం గ్రామంలో పురుగుల మందు తాగాడు. సంబంధిత పోటోను, ఆత్మహత్యయత్యానికి కారణాలను, సిఐ, ఇతర పోలీసులపై చర్యలు తీసుకోంటూ రాసిన పేపర్ ను సోషల్ మీడియాలో పోస్టు చేశాడు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు హుటాహుటినా బాధితుడిని సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సంబంధిత అంశంపై సీఐని వివరణ కోరగా తాను ఎవరిని కొట్టలేదని, కావాలని ఇలాంటివి చేస్తున్నారని, తన దగ్గరికి వచ్చిన అన్నదమ్ములకు కౌన్సిలింగ్ ఇచ్చి తన తల్లి సమక్షంలోనే మాట్లాడి పంపించానని తెలిపారు.

## రాజీవ్ రహదారి ముట్టడిని జయప్రదం చేయాలి....

**మద్దూరు/మేజర్ న్యూస్....**



చేర్యాలను రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని చేపట్టిన రాజీవ్ రహదారి ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని చేర్యాల రెవెన్యూ డివిజన్ జేఏసీ మద్దూరు దూల్మిట్ట మండలాల కన్వీనర్ మలిపెద్ది మల్లేశం పిలుపునిచ్చారు. ఆదివారం మద్దూరు మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ చేర్యాలను రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయాలని జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన రాజీవ్ రహదారి ముట్టడి కార్యక్రమంలో మండల వ్యాప్తంగా ప్రజలు నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మేక సంతోష్ కుమార్, మాజీ సర్పంచ్ జీడి కంటి సుదర్శన్, మాజీ ఎంపీటీసీ గుజ్జుక సమ్మయ్య, సుందరగిరి పరుశరాములు, పార్టీ నాయకులు జేఏసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అనుమతులు లేకుండా నిర్మాణాలు



**కొండాపూర్ మేజర్ న్యూస్**
కొండాపూర్ మండలం మన్సాన్పల్లి గ్రామ శివారు 189 సర్వే నంబరులో గ్రామపంచాయతీ అనుమతులు లేకుండా ప్రైవేట్ వ్యక్తులు విలాసవంతమైన భవనం నిర్మించి చుట్టూ ప్రహరీ గోడలు నిర్మించారు నాలా కన్వర్షన్ చేయకుండానే అగ్రికల్చర్ భూమిలో ఈ నిర్మాణం జరగడంతో గతంలో పత్రికల్లో కథనాలు రాయగా, పంచాయతీ కార్యదర్శి మూడు నోటీసులు జారీ చేశారు. కానీ నిర్వాహకులు స్పందించకపోవడంతో విషయాన్ని అప్పటి తాసిల్దార్కు వ్రాతపూర్వకంగా తెలియజేసినా చర్యలు తీసుకోలేదు. 189 సర్వే నంబరు అసైన్మెంట్ భూమి లేదా పట్టా భూమి కాదో నిర్ధారించి, అనుమతులు లేకుండా నిర్మించిన వారిపై చర్యలు తీసుకోవాలని రెవెన్యూ, పంచాయతీ అధికారులు విచారణ జరపాలని గ్రామస్తులు కోరుతున్నారు.

